PRABHATA GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

వరంగల్ | సంచిక 217 | సంపుటి 4 | శుక్రవారం | 24-04-2026 | పేజీలు 4 | వెల 3/- | ఎడిటర్ పి. రవిచంద్ర

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 7780470374




2



- స్తంభించిన రవాణా వ్యవస్థ..
- జన జీవనం అస్తవ్యస్తం
- నిరసనలతో హోరెత్తిన ఆర్టీసీ బస్ డిపోలు
- కార్మికుల ఆత్మహత్యాయత్నాలతో ఉద్రిక్తత
- చర్చలకు దిగొచ్చిన సర్కార్
- నేడు జేఏసీతో భట్టి బృందం భేటీ..

## రెండో రోజు
# ఉద్రిక్తత
## రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డెక్కని బస్సులు..

తెలంగాణలో ఆర్టీసీ సమ్మె సెగ సెక్రటేరియట్ నుంచి గల్లీ డిపోల వరకు పాకింది. రెండో రోజు బస్సులు రోడ్డెక్కకపోవడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించగా, డిపోల వద్ద కార్మికుల ఆత్మహత్యాయత్నాలు రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తతకు దారితీశాయి. పరిస్థితి తీవ్రతను గమనించిన రేవంత్ సర్కార్ ఎట్టకేలకు మెట్టు దిగి.. సమస్యల పరిష్కారానికి చర్చల బాట పట్టింది. ఆర్టీసీ జేఏసీ నేతలతో చర్చలు జరపాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందాన్ని కేబినెట్ ఆదేశించింది. ఒకవైపు చర్చల ప్రతిపాదనలు వస్తున్నా, మరోవైపు తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆపేది లేదని, బతుకమ్మ నిరసనలు, అర్ధనగ్న ప్రదర్శనలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జేఏసీ హెచ్చరించింది.

—ప్రభాత గమనం , హైదరాబాద్



2

## దిగొచ్చిన
# సర్కార్

- నేడు జేఏసీతో భట్టి బృందం చర్చలు..
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- నర్సంపేట,నల్గొండలో డ్రైవర్ల ఆత్మహత్యాయత్నం
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు

విలీనం డిమాండ్ తో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన పోరాటం రణరంగంగా మారింది. నర్సంపేట డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నంతో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతుండటం, సమ్మె ఉధృతం కావడంతో ప్రభుత్వం చర్చలకు సిద్ధమైంది. 'సానుకూలంగా ఉన్నాం.. ఎవరూ ప్రాణాలు తీసుకోవద్దు' అంటూ సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేస్తూ, నేడు భట్టి విక్రమార్క నేతృత్వంలో చర్చలకు రంగం సిద్ధం చేశారు. గురువారం జరిగిన అత్యవసర కేబినెట్ భేటీలో సమ్మె అంశంపై సుదీర్ఘంగా చర్చించిన ప్రభుత్వం, కార్మికులతో సామరస్యంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నేడు మంత్రుల బృందంతో చర్చలకు కార్మిక సంఘాలను ఆహ్వానించింది. అయితే, చర్చల ప్రతిపాదన వచ్చినా తమ ఆందోళనలు ఆపేది లేదని జేఏసీ వారమంతా నిరసనల కార్యాచరణ ప్రకటించడం ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది.

—ప్రభాత గమనం , హైదరాబాద్

## కాళేశ్వరంపై వెనక్కి తగ్గేదే లే..

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- పీఏసీఎస్ ల భర్తీకి నామినేటెడ్ పద్ధతి..
- గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి 'టాటా' గ్రీన్ సిగ్నల్
- ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం మంత్రుల జీతాల్లో కోత
- కేబినెట్ సంచలన నిర్ణయాలు

2





## గిరిజనుల సమస్యల
# పరిష్కారమే లక్ష్యం

- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకెన్
- విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ..
- గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనం

3

- నిజామాబాద్ జిల్లాలో వడగళ్ల వాన బీభత్సం
- నేలవాలిన వరి, మొక్కజొన్న, మామిడి రైతులకు తీవ్ర నష్టం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం.. ఆదుకోవాలని రైతుల ఆవేదన

ఉదయం భానుడి భగభగలు.. సాయంత్రం వడగళ్ల వానల బీభత్సం! నిజామాబాద్ జిల్లాలో వాతావరణం చేస్తున్న వింత పోకడలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. గత రెండు రోజులుగా కురిసిన అకాల వర్షా లు జిల్లా రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టపడి పండించి, చేతికొచ్చిన పంట కళ్లముందే నేలపాలవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

## అకాల వర్షం..
# అపార నష్టం



2

# చర్చలకు దిగొచ్చిన ప్రభుత్వం

- నేడు జేఏసీతో భట్టి విక్రమార్క బృందం భేటీ..
- సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- నర్సంపేట, నల్గొండలో డ్రైవర్ల ఆత్మహత్యాయత్నం..
- రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు




ప్రభాత గమనం, హైదరాబాద్ :

రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె చిలికి చిలికి గాలివానలా మారుతోంది. రెండో రోజుకు చేరుకున్న సమ్మె ఉగ్రరూపం దాల్చడంతో రాష్ట్ర రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. కార్మికుల ఆత్మబలిదాన యత్నాలు, పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతను గమనించిన ప్రభుత్వం ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలు చేపట్టింది. కార్మికులతో తక్షణమే చర్చలు జరపాలని, వారిని శాంతింపజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రుల బృందం ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరపనుంది.

### కేబినెట్‌లో ఆర్టీసీపైనే ప్రధాన చర్చ

గురువారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా ఆర్టీసీ సమ్మె అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. సమ్మె వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కార్మికుల ఆత్మహత్యాయత్నాలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, వారు ఎవరూ ప్రాణాలు తీసుకోవద్దని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సమస్యలు చర్చల ద్వారానే పరిష్కారం అవుతాయని, రేపు (శుక్రవారం) భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల కమిటీ జేఏసీని పిలిచి మాట్లాడాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### నర్సంపేటలో ఉద్రిక్తత..

సమ్మెలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట డిపో వద్ద గురువారం అత్యంత విషాదకర సంఘటన చోటుచేసుకుంది. టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్న ఆవేదనతో డ్రైవర్ కోలా శంకర్ గౌడ్ అందరూ చూస్తుండగానే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్రంగా గాయపడిన ఆయనను తొలుత వరంగల్ ఎంజీఎంకు, అనంతరం మెరుగైన వైద్యం కోసం గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మరోవైపు నల్గొండలో డ్రైవర్ వెంకన్న డీజిల్ పోసుకుని బలవన్మరణానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఖమ్మం జిల్లా భద్రాచలం డిపో డ్రైవర్ లింగారెడ్డి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలతో రాష్ట్రంలోని అన్ని డిపోల వద్ద ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

### వారమంతా నిరసనలకు జేఏసీ పిలుపు

ప్రభుత్వం చర్చలకు పిలిచినప్పటికీ, తమ పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదని ఆర్టీసీ జేఏసీ స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని ఈయూ కార్యాలయంలో భేటీ అయిన జేఏసీ నేతలు వెంకన్న, థామస్‌రెడ్డి తదుపరి కార్యాచరణను ప్రకటించారు.

**నేడు:** అన్ని డిపోల ఎదుట మౌన ప్రదర్శనలు
**శనివారం:** అన్ని చోట్ల వంటా–వార్పు కార్యక్రమం
**ఏప్రిల్ 26:** జిల్లాల్లో కార్మిక కవాతు
**ఏప్రిల్ 27:** మహిళా కార్మికుల బతుకమ్మ నిరసనలు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల అందజేత
**ఏప్రిల్ 29:** డిపోల ముందు అర్ధనగ్న ప్రదర్శనలు

ప్రభుత్వ చర్చలు ఏ మేరకు సఫలం అవుతాయో, ముఖ్యమంత్రి ఇచ్చిన 'సానుకూల' హామీ కార్యరూపం దాలుస్తుందో లేదో వేచి చూడాలి.

# కాళేశ్వరంపై వెనక్కి తగ్గేదే లే..

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం
- పీఏసీఎస్‌ల భర్తీకి నామినేటెడ్ పద్ధతి..
- గచ్చిబౌలి స్టేడియం అభివృద్ధికి 'టాటా' గ్రీన్ సిగ్నల్
- ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం మంత్రుల జీతాల్లో కోత
- కేబినెట్ సంచలన నిర్ణయాలు



ప్రభాత గమనం, హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో సుదీర్ఘంగా జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన కాళేశ్వరం అవకతవకలపై సీబీఐ విచారణ వేగవంతం చేయడం నుంచి, రాష్ట్ర క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి వరకు కేబినెట్ పలు అంశాలకు ఆమోదం తెలిపింది. కేబినెట్ భేటీ అనంతరం మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు.

### కాళేశ్వరంపై విచారణకు సీబీఐ డైరెక్టర్ ను కలుస్తాం : ఉత్తమ్

కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన భారీ అవకతవకలపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాసి 9 నెలలు గడుస్తున్నా స్పందన లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. "నేను, సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే స్వయంగా సీబీఐ డైరెక్టర్‌ను కలవబోతున్నాం. కాళేశ్వరంపై హైకోర్టు ఇచ్చిన తీర్పును బీఆర్ఎస్ నేతలు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. కమిషన్ ఏర్పాటు చట్టవిరుద్ధం కాదని కోర్టు స్పష్టం చేసింది. కేసీఆర్, హరీష్ రావు నిర్దోషులని కోర్టు ఎక్కడా చెప్పలేదు" అని ఆయన వివరించారు. ఈ విషయంలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో చర్చించి తదుపరి న్యాయ పోరాటం చేస్తామన్నారు.

### ఉద్యోగుల కోసం మంత్రుల త్యాగం

గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో పడిన రూ. 6 వేల కోట్ల ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను చెల్లించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం మంత్రుల వేతనాల్లో సగం (50 శాతం) కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఉద్యోగుల ప్రయోజనాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

### మరికొన్ని కీలక కేబినెట్ నిర్ణయాలు:

పీఏసీఎస్ భర్తీ: రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల చైర్మన్ల పదవీ కాలం పూర్తయిన నేపథ్యంలో, రాబోయే రోజుల్లో ఆ పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గచ్చిబౌలి స్టేడియంను పీపీపీ (PPP) పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు టాటా సంస్థ ముందుకొచ్చింది. స్టేడియం పరిధిలోని 76 ఎకరాలను రూ. 700 కోట్లతో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

# అకాల వర్షం.. అపార నష్టం

- నిజామాబాద్ జిల్లాలో వడగళ్ల వాన బీభత్సం
- నేలవాలిన వరి, మొక్కజొన్న, మామిడి రైతులకు తీవ్ర నష్టం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం.. ఆదుకోవాలని రైతుల ఆవేదన

ప్రభాత గమనం, నిజామాబాద్ ప్రతినిధి:



ఉదయం ఎండలు దంచి కొడుతుండగా.. సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం మారి ఈదురుగాలులు, వడగళ్లతో కూడిన వర్షాలు కురుస్తుండటంతో అన్నదాత కుదేలవుతున్నాడు. గత రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా కురిసిన అకాల వర్షం జిల్లా రైతాంగాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. ఆరుగాలం కష్టపడి పండించి, చేతికొచ్చిన పంట కళ్లముందే నేలపాలవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు.

### నేలపాలైన పంట.. కన్నీరు పెడుతున్న రైతు

జిల్లాలోని సిరికొండ, డిచ్‌పల్లి, ఇందల్వాయి, ధర్పల్లి మండలాల్లో వాన బీభత్సం సృష్టించింది. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న పంటలు భారీ ఈదురుగాలుల ధాటికి నేలవాలాయి. విత్తులు రాలిపోయి కేవలం గడ్డి మాత్రమే మిగిలిందని రైతులు వాపోతున్నారు. నా ఆరెకరాల పొలం అకాల వర్షం ధాటికి నాశనమైంది. విత్తు లేకుండా పూర్తిగా రాలిపోయింది. కేవలం గడ్డి మాత్రమే మిగిలింది. దీనిని ఏం చేయాలో కూడా అర్థం కావడం లేదు" అని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

### కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నీటిపాలు

ఇందల్వాయి, చాంద్రాయన్‌పల్లి, సిర్నపల్లి, సిరికొండ, కుర్దుల్‌పేట్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం వర్షపు నీటిలో తడిసిపోయింది. ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం జరగడం వల్లే తమకు ఈ పరిస్థితి వచ్చిందని, వరద నీరు ధాన్యం కుప్పల్లోకి చేరడంతో పంట కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని నిబంధనలు పక్కన పెట్టి ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలని వారు వేడుకుంటున్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాల సెగ

కేవలం నిజామాబాద్‌లోనే కాకుండా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ వర్షం బీభత్సం సృష్టించింది. రామాయంపేటలో వడగళ్ల వానకు మామిడి కాయలు నేలరాలాయి. జహీరాబాద్ డివిజన్ జర్లపల్లి, చిలేమామిడి గ్రామాల్లో రోడ్లపై చెట్లు విరిగిపడగా, పలు ఇళ్లపై కప్పులు ఎగిరిపోయాయి. మేడ్చల్ జిల్లాలోని కుత్బుల్లాపూర్, సూరారం ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకూలాయి. చింతల్‌లో చెట్టు పడి రెండు విద్యుత్ స్తంభాలు విరిగి ద్విచక్ర వాహనాలపై పడటంతో అవి ధ్వంసమయ్యాయి. అకాల వర్షాలతో నష్టపోయామని, ప్రభుత్వం తక్షణమే ఎన్యూమరేషన్ నిర్వహించి, పంట నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతాంగం కోరుతోంది.



# బెట్టింగులో రూ.26 లక్షల నష్టం

- అప్పులు తీర్చేందుకు అంతర్రాష్ట్ర దొంగగా మారిన సూపర్ వైజర్!
- ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో వైద్యురాలి బంగారం చోరీ..
- కడపలో అదుపులోకి తీసుకున్న పోలీసులు
- 17 తులాల బంగారం రికవరీ.. నిందితుడిపై ఏడు కేసులు

ప్రభాత గమనం, హైదరాబాద్ :

తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశ, ఐపీఎల్ బెట్టింగ్‌ల వ్యసనం ఒక సామాన్య సూపర్ వైజర్‌ను అంతర్రాష్ట్ర దొంగగా మార్చాయి. బెట్టింగ్‌లో ఏకంగా 26 లక్షల రూపాయలు పోగొట్టుకుని, ఆ అప్పులు తీర్చడం కోసం ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో వరుస చోరీలకు పాల్పడుతున్న అన్నారెడ్డి వెంకట శివారెడ్డిని హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు.

### అనంతపురం బస్సులో చోరీ..

ఈ నెల 13న అనంతపురం నుంచి హైదరాబాద్‌కు వస్తున్న మీనా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఈ భారీ చోరీ జరిగింది. హైటెక్‌సిటీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యురాలు అదే బస్సులో స్లీపర్ కోచ్‌లో ప్రయాణిస్తున్నారు. బస్సులో అందరూ నిద్రిస్తున్న సమయం చూసి, నిందితుడు శివారెడ్డి ఆమె హ్యాండ్ బ్యాగ్ నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు ఉన్న పర్సును తస్కరించాడు. చోరీ చేసిన వెంటనే తను హైదరాబాద్ వరకు టికెట్ తీసుకున్నప్పటికీ, ఎవరికీ అనుమానం రాకుండా రాత్రికి రాత్రే జడ్చర్ల వద్ద బస్సు దిగి పరారయ్యాడు. తెల్లారేసరికి హైదరాబాద్ చేరుకున్న బాధితురాలు తన ఆభరణాలు మాయమైనట్లు గుర్తించి అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### సాంకేతిక ఆధారాలతో కడపలో పట్టివేత


గోల్కొండ జోన్ డీసీపీ చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసులు సీసీ ఫుటేజ్, బస్సు రిజర్వేషన్ చార్టులను క్షుణ్ణంగా పరిశీలించి నిందితుడిని శివారెడ్డిగా గుర్తించారు. ప్రత్యేక టీమ్‌లు నిందితుడిని వెంబడించి ఏప్రిల్ 20న కడప జిల్లా చిన్నచౌక్ సమీపంలో, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద అదుపులోకి తీసుకున్నాయి. నిందితుడి నుంచి 17 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేశారు.

### బెట్టింగ్ ఊబిలో రూ. 26 లక్షలు

కర్నూలు జిల్లా బుధవారపేటకు చెందిన శివారెడ్డి ఒకప్పుడు సూపర్ మార్కెట్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేసేవాడు. విలాసాలకు అలవాటు పడి ఐపీఎల్ బెట్టింగ్‌లు మొదలుపెట్టాడు. ఆ మాయలో పడి ఇప్పటివరకు సుమారు రూ.26 లక్షలు పోగొట్టుకున్నాడు. పెరిగిన అప్పుల భారం నుంచి గట్టెక్కేందుకు 2009 నుంచి దొంగతనాల బాటపట్టాడు. ఇతనిపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో కలిపి మొత్తం ఏడు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.

# తెలంగాణపై రాహుల్ నజర్

- మే నెలలోగా నామినేటెడ్ పదవుల భర్తీ!
- ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేతతో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ
- రాష్ట్ర రాజకీయాలపై సుదీర్ఘ చర్చ



ప్రభాత గమనం, హైదరాబాద్/ఢిల్లీ :

రాష్ట్రంలో పాలన, పార్టీ బలోపేతంపై కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మహేశ్‌కుమార్ గౌడ్ తొలిసారిగా ఢిల్లీలో ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. దాదాపు గంటకు పైగా జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ పథకాల అమలు, పార్టీ సంస్థాగత మార్పులపై సుదీర్ఘంగా చర్చించారు.

### పాలనపై ప్రశంసలు.. పదవులపై స్పష్టత

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల పురోగతిని మహేశ్‌కుమార్ గౌడ్ రాహుల్ గాంధీకి వివరించారు. ముఖ్యంగా ఆరు గ్యారంటీల అమలు తీరును ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదే క్రమంలో పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపునిచ్చే అంశంపై చర్చకు వచ్చింది. మే నెల లోపు రాష్ట్రంలోని అన్ని కీలక నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ ప్రకటించారు. దీనివల్ల ద్వితీయ శ్రేణి నాయకత్వంలో నూతనోత్సాహం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### హైదరాబాద్ లో జాతీయ ఓబీసీ సదస్సు

రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా ఓబీసీ (OBC) గణనపై కాంగ్రెస్ పోరాటాన్ని ఉధృతం చేయాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ జాతీయ ఓబీసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని మహేశ్‌కుమార్ గౌడ్ కోరగా, రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించారు. దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణను మోడల్‌గా చూపిస్తూ ఓబీసీ కార్డుతో ముందుకు వెళ్లాలని అధిష్టానం భావిస్తోంది.

### కేబినెట్ నిర్ణయాలకూ బలం

ఒకవైపు హైదరాబాద్‌లో కేబినెట్ భేటీ ముగియడం, మరోవైపు ఢిల్లీలో పార్టీ అధిష్టానంతో టీపీసీసీ చీఫ్ సమావేశం కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కాళేశ్వరంపై సీబీఐ విచారణ, ఆర్టీసీ సమ్మె పరిష్కారం వంటి కీలక నిర్ణయాలకు అధిష్టానం మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయం పెంచడం ద్వారా విపక్షాలకు అవకాశం ఇవ్వకూడదని రాహుల్ గాంధీ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ఈ భేటీతో అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ రాబోయే నెల రోజుల్లో భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రెండోరోజు రోడ్డెక్కని బస్సులు.. సమ్మె ఉధృతం

- స్తంభించిన రవాణా వ్యవస్థ.. జన జీవనం అస్తవ్యస్తం
- నిరసనలతో హోరెత్తిన ఆర్టీసీ బస్ డిపోలు
- కార్మికుల ఆత్మహత్యాయత్నాలతో ఉద్రిక్తత
- చర్చలకు దిగొచ్చిన సర్కార్
- నేడు జేఏసీతో భట్టి బృందం భేటీ..



ప్రభాత గమనం, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె రెండో రోజు గురువారం కూడా అత్యంత విజయవంతమైంది. పల్లె వెలుగు నుంచి ఏసీ బస్సుల వరకు అన్నీ డిపోలకే పరిమితం కావడంతో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. కార్మికుల ఆత్మహత్యాయత్నాలు, విపక్షాల మద్దతుతో సమ్మె ఉగ్రరూపం దాల్చడంతో ప్రభుత్వం ఎట్టకేలకు దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు (శుక్రవారం) డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందం కార్మిక సంఘాల జేఏసీతో చర్చలు జరపనుంది.

### నిర్మానుష్యంగా మారిన బస్టాండ్లు..

రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాలైన హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం వంటి ప్రాంతాలకు బస్సులు నడవకపోవడంతో దూర ప్రాంత ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గోదావరిఖనిలో సమ్మె ప్రభావం తీవ్రంగా కనిపించింది. డిపో నుంచి ఒక్క బస్సు కూడా బయటకు రాలేదు. తాత్కాలిక డ్రైవర్లను పిలిచినప్పటికీ కార్మికుల నిరసనల భయంతో వారు రాలేదు. కరీంనగర్ నుంచి మంచిర్యాల వరకు కొన్ని ఎలక్ట్రిక్ బస్సులు నడవడం మినహా మిగిలిన అన్ని రూట్లు మూతపడ్డాయి. మంథని డిపోలో కార్మికులు బస్టాండ్ ఎదుట భారీ ఆందోళన చేపట్టారు. ఇక్కడ 24 అద్దె బస్సులను నడిపించేందుకు అధికారులు ప్రయత్నించారు.

### మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన

కార్మికులు తమ నిరసనను వినూత్నంగా వ్యక్తం చేస్తున్నారు. గోదావరిఖనిలో కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. "అద్దె బస్సుల యజమానులారా.. మా పొట్ట కొట్టకండి" అంటూ వేడుకోవడం అందరినీ ఆలోచింపజేసింది. మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుతో పాటు బీఆర్ఎస్, బీజేపీ నేతలు కార్మికులకు మద్దతు ప్రకటించారు.

### ఉద్రిక్తతకు దారితీసిన బలవన్మరణ యత్నాలు

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌తో వరంగల్ జిల్లా నర్సంపేటలో డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం రాష్ట్రవ్యాప్త సంచలనమైంది. 80 శాతం గాయాలతో ఉన్న ఆయనను హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. అటు నల్గొండలో డ్రైవర్ వెంకన్న, ఖమ్మంలో డ్రైవర్ లింగారెడ్డి కూడా బలవన్మరణానికి యత్నించడంతో వాతావరణం ఉద్రిక్తంగా మారింది.

# ఆటోబోల్తా పడి బాలిక మృతి

ప్రభాత గమనం, పరకాల :



పాఠశాలకు సెలవులు రావడంతో సోదరిని తీసుకెళ్లడానికి వచ్చి తిరుగు ప్రయాణంలో అక్క కానరాని లోకాలకు వెళ్లిన ఘటన మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామానికి చెందిన కోల సాన్విక (25) తన భర్త అనిల్, అక్క ముదురుకోళ్ల స్వప్నతో కలిసి వారి సొంత ఆటోలో మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న తన చెల్లెలు సాత్వికను పాఠశాలకు చివరి పనిదినం కావడంతో తీసుకెళ్లడానికి పాఠశాలకు చేరుకున్నారు. తిరిగి తన చెల్లిని తీసుకువెళ్లుతున్న క్రమంలో మండలంలోని పర్లపల్లి గ్రామ శివారులో ఆటో అదుపుతప్పి బోల్తా పడగ కోల సాన్విక అక్కడికక్కడే మృతి చెందింది. ఆటోలో ప్రయాణిస్తున్న మిగతా వారికి గాయాలు కాగా వారిని 108 వాహనంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్
- విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ..
- గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనం



ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

ములుగు జిల్లా గిరిజన ప్రాంతాల అభివృద్ధి, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని మచ్చాపూర్ జీకే గుంపును ఎస్పీ సందర్శించి,అక్కడ నివసిస్తున్న గుత్తికోయ గిరిజనులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ పర్యటనలో భాగంగా గిరిజనులు తమ దైనందిన సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు.ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు పొంగిపొర్లడం వల్ల రాకపోకలు నిలిచిపోతున్నాయని,వెంటనే వంతెన నిర్మించాలని కోరారు.అలాగే తాగునీరు, విద్యుత్,సరైన రహదారి సౌకర్యాలు కల్పించాలని విన్నవించారు.దీనిపై ఎస్పీ స్పందిస్తూ..సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గిరిజన బిడ్డలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని, పాఠశాల స్థాయిలో విద్యార్థులు చదువు మధ్యలో ఆపేయకూడదని ఎస్పీ సూచించారు.విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు.అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు,వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. అడవుల్లో చెట్లను నరకరాదని,పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఇతర ప్రాంతాల నుండి వచ్చే కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.దేశవ్యాప్తంగా మావోయిజం ప్రభావం తగ్గిందని,అభివృద్ధి వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అధికార హోదాను పక్కన పెట్టి,ఎస్పీ గిరిజనులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేయడం స్థానికులలో భరోసా నింపింది.గిరిజనుల అభ్యున్నతికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు డీఎస్పీ రవీందర్, పస్రా సీఐ దయాకర్,ఇన్స్పెక్టర్ శంకర్,ఎస్ఐలు తాజుద్దీన్, అంజనేయులు స్థానిక గిరిజన సర్పంచ్,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు





## కనులపండువగా మాతృ, పితృ పాదపూజ

- ఇనుగుర్తి విజ్ఞాన్ పాఠశాలలో ఉద్వేగభరిత వాతావరణం
- మురిసిపోయి తల్లిదండ్రులు
- విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకే : విజ్ఞాన్ యాజమాన్యం

ఇనుగుర్తి, ఏప్రిల్ 23, (ప్రభాతగమనం):

ప్రస్తుత సమాజంలో మాయమవుతున్న నైతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందించే దిశగా ఇనుగుర్తి మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ యాజమాన్యం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గురువారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో వారి తల్లిదండ్రులకు కనుల పండువగా పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంజి అర్చన రెడ్డి, కరెస్పాండెంట్ గంజి వీరేందర్ రెడ్డి లు మాట్లాడుతూ.. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తల్లిదండ్రుల కష్టాలను విద్యార్థులు అర్థం చేసుకోవాలన్న సదుద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. మాతృ దేవోభవ.. పితృ దేవోభవ అనే సూక్తిని ఆచరణలో చూపుతూ, పెద్దలను గౌరవించే సద్గుణాలను చిన్నప్పటి నుంచే పిల్లలకు అలవాటు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తమ పిల్లలు భక్తిశ్రద్ధలతో పాదాలు కడిగి, పూలు చల్లి నమస్కరించడంతో పలువురు తల్లిదండ్రులు ఉద్వేగాన్ని ఆపుకోలేక ఆనందభాష్పాలు రాల్చారు. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఇంట్లో ఎప్పుడూ అల్లరి చేస్తూ తిరిగే మా పిల్లలు.. నేడు ఎంతో క్రమశిక్షణతో కూర్చుని మా పాదాలకు పూజ చేయడం జీవితంలో మరువలేని, అత్యంత మధురమైన జ్ఞాపకం అని సంతోషం వ్యక్తం చేశారు. పిల్లల్లో ఇలాంటి సంస్కారాన్ని నింపుతున్న పాఠశాల యాజమాన్యానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన ప్రత్యేక నృత్య ప్రదర్శనలు, సందేశాత్మక నాటకాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వెనగండ్ల చంద్రమోహన్, భాస్కరాచారి, తోట అనిత, బోళ్ల సుజాత, పింగిలి రమాదేవి, కారంపూరి అనూష, ఉడుత శ్వేత, కదిర రమ్య తదితరులతో పాటు, విశేష సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## వరంగల్ కమిషనరేట్‌లో ఇద్దరు ఎస్సైలు సస్పెన్షన్

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో


వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సబ్‌ఇన్స్పెక్టర్లపై వచ్చిన ఆరోపణలు నిజమని నిర్ధారణ కావడంతో వారిని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ రవి కుమార్‌తో పాటు ప్రస్తుతం సి.ఏ.ఆర్ విభాగంలో అటాచ్డ్‌గా ఉన్న ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌పై పలు ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టగా, వాటిలో నిజం ఉన్నట్లు తేలింది. దీంతో క్రమశిక్షణా చర్యలలో భాగంగా ఇద్దరు ఎస్ఐలను సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# పేదల పాలిట సంజీవుడు

- ప్రాణం నిలిపిన సంజీవరెడ్డి
- మానవత్వం చాటుకున్న మార్కెట్ చైర్మన్






SRINIVASULU, LLM., MBA., CHIEF MINISTER ... ENT OF TELANGANA
CHIEF MINISTER'S OFFICE
Lr. No.4961/CMRF-LOC/2026, Dated:23-04-2026
CR No. 3310126004916148
Director, NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.
Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment ... individuals-Reg.
Ref:- 1. Letter from the SRI BALRAM NAIK PORIKA, MP - MAHABUBABAD, dt.:22-04-2026
@@@
The Hon'ble Chief Minister desires that the treatment of Kandipati Nagaraju, ...nkanna, Kalwala, MAHABUBABAD to be extended as the Hon'ble Chief Minister ...red for sanction of an amount of Rs.2,50,000/-(Rupees Two Lakh ...usand Only) to undergo GBS.
Necessary action may please be taken for providing treatment to the indiv... send the bill after completion of the treatment.
With best wishes, Yours sinc... (Vemula Sriniva...)
...y to: ...BALRAM NAIK PORIKA, MAHABUBABAD
to: ...ipati Nagaraju, Venkanna, ...la, MAHABUBABAD
- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

కేసముద్రం ఏప్రిల్ 23(ప్రభాత గమనం):

ఆపదలో ఉన్న వారికి అభయమిస్తూ, 'నేనున్నానంటూ' ముందుండి నడిచే కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మరోమారు తన ఉదారతను చాటుకున్నారు. ఆపదలో ఉన్న ఒక నిరుపేద యువకుడికి అండగా నిలిచి, సమయస్ఫూర్తితో స్పందించి నిజమైన ప్రజానాయకుడిగా నిలిచారు.కల్వల గ్రామానికి చెందిన కందిపాటి నాగరాజు తండ్రి వెంకన్న గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. వైద్యులు పరీక్షలు నిర్వహించగా, అతనికి గ్యులియన్ బారీ సింగ్రోమ్ (జిబిఎస్) అనే అరుదైన ప్రమాదకరమైన వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయ్యింది. మెరుగైన వైద్యం అత్యవసరమైన తరుణంలో, కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వారు తీవ్ర ఆందోళనలో పడ్డారు.ఈ విషయం తెలుసుకున్న గంట సంజీవరెడ్డి తక్షణమే స్పందించారు. కేవలం సానుభూతి చూపడమే కాకుండా, స్వయంగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రి ఆర్ఎంఓ తో ఫోన్లో మాట్లాడి వెంకన్న కు వెంటనే అడ్మిషన్ దొరికేలా చూశారు.వైద్య ఖర్చులు భరించే శక్తి లేని ఆ పేద కుటుంబానికి అండగా నిలిచేందుకు, సంజీవరెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఎంపీ సహకారంతో యుద్ధ ప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను మంజూరు చేయించి, ఆ బాధిత వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు."ప్రజల కష్టాల్లో తోడుండటమే నిజమైన పదవికి సార్థకత అని సంజీవరెడ్డి మరోసారి నిరూపించారు. సకాలంలో ఆయన స్పందించకపోతే ఒక ప్రాణం గాల్లో కలిసిపోయేది" అని స్థానికులు కొనియాడుతున్నారు. సమయానికి స్పందించి ప్రాణదాతగా నిలిచిన గంటా సంజీవరెడ్డిని కల్వల గ్రామస్తులతో పాటు నియోజకవర్గ ప్రజలు 'నిజమైన సంజీవుడు' అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# దాహార్తిని తీర్చడం అభినందనీయం

- కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత




కేసముద్రం, ఏప్రిల్ 23(ప్రభాత గమనం):

ఎండలు మండిపోతున్న వేళ ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు కేసముద్రం మున్సిపాలిటీ అండగా నిలిచింది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసి ఉచిత చలివేంద్రాలను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్‌పర్సన్ అల్లం రామ నాగేశ్వర్ రావు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.పట్టణంలోని రద్దీ ప్రాంతాలైన పొట్టి శ్రీరాములు సెంటర్, విలేజ్ ఎన్టీఆర్ సెంటర్, మరియు అంబేద్కర్ సెంటర్ వద్ద ఈ చలివేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. అలాగే పూలే సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాన్ని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ప్రారంభించి, మున్సిపాలిటీ చేస్తున్న సామాజిక సేవను కొనియాడారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. "తీవ్రమైన ఎండల దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలని, వారికి స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దారావత్ కిషోర్, వేముల భారతి, కనుకుల సుభద్ర, వల్లందాస్‌ఉమా, బానోత్ విజయ, బండారు దయాకర్, నీలం దుర్గేష్,నెహ్రూ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి ఆయాబ్ ఖాన్, సంకపల్లి నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ రడం వెంకన్న, బట్టు శ్రీను, అల్లం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

- సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారథి రెడ్డి




మహబూబాబాద్, ఏప్రిల్ 23(ప్రభాత గమనం):

గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడిన నాయకులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారథి రెడ్డి డిమాండ్ చేశారు. గత ఉద్యమ కాలంలో నమోదైన కేసులకు సంబంధించి గురువారం ఆయన స్థానిక కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు..ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు.నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల గొంతు నొక్కుతుంటే, పోలీసులు ప్రభుత్వానికి వంత పాడుతూ శాంతియుతంగా పోరాటం చేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నేతలపై అక్రమంగా కేసులు బనాయించారని అజయ్ సారథి రెడ్డి మండిపడ్డారు. "సమ్మెలు ముగిసి ఏళ్లు గడుస్తున్నా, పాలకులు మారుతున్నా.. ఆనాడు పెట్టిన కేసులు మాత్రం నేటికీ కార్మికులను, నేతలను వేధిస్తూనే ఉన్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసీని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేస్తామన్న హామీలు ఇప్పటికీ నీటి మూటలుగానే మిగిలిపోయాయని ఆయన విమర్శించారు. అప్పట్లో అనుభవం లేని డ్రైవర్లతో బస్సులు నడిపించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారని, కార్మికులపై ఉక్కుపాదం మోపాలని చూసిన ఏ ప్రభుత్వానికైనా పతనం తప్పదని హెచ్చరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే కార్మికులపై ఉన్న అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, కౌన్సిలర్లు రేశపల్లి నవీన్, సంధ్యా శ్రావణ్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిండ్ల సాంబలక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా పాల్గొన్నారు. వారితో పాటు కూరాకుల పాల్, మంద శంకర్, ఎండి షంషీర్, లక్ష్మీనరసు, రామ నర్సు, కోన సత్యం, తండా మాధవి, ఎండి అలీమా, తండ వినోద, మర్కాల విజయలక్ష్మి, బూరుగడ్డ రమా, గద్దం స్వరూప, కవిత, పద్మ, భానోత్ బిచ్చ, నూకల ఐలయ్య, కాజా మియా, గుంటోజు రమేష్, లాలు, మధుకర్ తదితరులు కోర్టుకు హాజరైన వారిలో ఉన్నారు.



## బలపాల బడిలో వినూత్న ప్రయోగం

- వేసవి సెలవుల్లోనూ విద్యా వికాసం
- విద్యార్థులకు 30 రోజుల సమ్మర్ వర్క్ షీట్ల పంపిణీ
- హెచ్ఎం సునీత బృందాన్ని ప్రశంసించిన సర్పంచ్ బాదావత్ బిక్కు నాయక్

కురవి, ఏప్రిల్ 23(ప్రభాత గమనం):

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బలపాల ప్రాథమిక పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయ బృందం ఒక అద్భుతమైన ముందడుగు వేసింది. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయం వృథా చేయకుండా, నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండేందుకు ఉపాధ్యాయులు స్వయంగా రూపొందించిన '30 రోజుల సమ్మర్ వర్క్ షీట్' బుక్లెట్లను గురువారం పాఠశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత అధ్యక్షతన జరిగిన పేరెంట్–టీచర్ సమావేశంలో విద్యార్థుల వార్షిక ప్రగతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాదావత్ బిక్కు నాయక్, ఉప సర్పంచ్ పిట్టల వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరై వర్క్ షీట్ల బుక్లెట్లను ఆవిష్కరించి, విద్యార్థులకు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి, సెలవుల కోసం కూడా ప్రణాళికాబద్ధంగా వర్క్ షీట్లు తయారు చేసిన హెడ్ మాస్టర్ సునీతను, వారి బృందాన్ని సర్పంచ్ మరియు గ్రామస్తులు కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల మేధో వికాసానికి ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం తిరువేంకటాచార్యులు, ఉపాధ్యాయులు మమత, జ్యోతి, వినోద్ కుమార్, రామారావు పాల్గొన్నారు. అలాగే పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు రామగాని రవి, దేపంగి బిక్షం, నాగరాజు, రవికుమార్, ఉపేందర్, మనీషా, త్రివేణి, సరిత, ఉమా, విష్ణువర్ధన్, వెంకటేశ్వర్లు, వీరయ్య, మానస, రాంబాబు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యం

- 30న హైదరాబాద్ లో రాష్ట్ర విద్యా సదస్సు
- గోడ పత్రికను ఆవిష్కరించిన టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్

మహబూబాబాద్, (ప్రభాత గమనం):

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న 'రాష్ట్ర విద్యా సదస్సు'ను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్ పిలుపునిచ్చారు. గురువారం బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. కేవలం ఉపాధ్యాయ సమస్యలకే పరిమితం కాకుండా, విద్యారంగ అభివృద్ధికి, సామాజిక మార్పు కోసం టీపీటీఎఫ్ నిరంతరం పోరాడుతోందని గుర్తుచేశారు. "కామన్ స్కూల్ సిస్టమ్" ద్వారా దేశంలోని బాలలందరికీ ఒకే రకమైన, నాణ్యమైన ఉచిత విద్యను అందించాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు.విద్య ద్వారానే సమాజం పురోగమిస్తుందని తెలిసినప్పటికీ, పాలకులు ప్రభుత్వ విద్యా వ్యవస్థను విస్మరిస్తుండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "కేజీ నుండి పీజీ వరకు ఉచిత, సమాన విద్యను అందించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామిక విలువలతో కూడిన విద్యా విధానంపై చర్చించేందుకే ఈ సదస్సును నిర్వహిస్తున్నాం," అని ఆయన వివరించారు. ఈ సదస్సులో ఉపాధ్యాయులు, విద్యావేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ భద్రు, ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్య ప్రకాష్, గొట్టిముక్కల పవన్ రాజ్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి తదితరులు పాల్గొన్నారు.



## దేశ తండాలో వైభవంగా బోనాలు

- భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మకు మొక్కులు

గార్ల, ఏప్రిల్ 23, ప్రభాత గమనం :

గార్ల మండలం పుల్లూరు గ్రామ పరిధిలోని దేశ తండా లో గురువారం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన బోనాల వేడుకలు కన్నుల పండుగగా సాగాయి. ఉదయం నుంచే తండాలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు నూతన వస్త్రాలు ధరించి, తలపై బోనాల ఎత్తుకుని నైవేద్యాలతో ఆలయానికి ప్రదర్శనగా తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, డీజే పాటల హోరుతో తండా పురవీధులన్నీ మార్మోగిపోయాయి. యువత తీన్మార్ దరువులకు స్టెప్పులేయగా, మహిళలు మంగళహారతులతో అమ్మవారికి నీరాజనాలు అర్పించారు.ముత్యాలమ్మ తల్లికి, బొడ్రాయికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాన్ని సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామం చల్లగా ఉండాలని కోరుకుంటూ భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ బాబురావు పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని జాతరను దిగ్విజయం చేశారు.

# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

- నర్సంపేటలో పెను విషాదం
- ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వ మొండివైఖరి ఫలితమేనా?
- అధైర్య పడకండి కలిసి పోరాడుదాం : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నర్సంపేట, ఏప్రిల్ 23(ప్రభాత గమనం):

ఆర్టీసీ సమ్మె రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తతలకు దారితీస్తున్న వేళ, వరంగల్ జిల్లా నర్సంపేటలో, నల్గొండలో గుండెల్ని పిండేసే విషాదం చోటుచేసుకుంది. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్ లు, మనస్తాపానికి గురై ఒకరు పెట్రోల్, మరొకరు కిరోసిన్ పోసుకుని ఆత్మహుతికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది.నర్సంపేటలో ఆర్టీసీ కార్మికుడు మంటల్లో చిక్కుకున్న శంకర్ గౌడ్‌ను చూసిన తోటి ఆర్టీసీ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించారు. వెంటనే మంటలను ఆర్పివేసి, తీవ్ర గాయాలపాలైన ఆయన్ను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉంది. మెరుగైన వైద్యం కోసం ఆయనను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనల పై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పందించారు.ఎవరు అధైర్య పడొద్దని తెలిపారు.ఈ ఘోర కలికానికి బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్న ఇప్పుడు సగటు పౌరుడిని వేధిస్తోందని అన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న జాప్యం ప్రాణాల మీదకు తెస్తోందా? అని ధ్వజమెత్తారు.చర్చల ద్వారా పరిష్కరించుకోవాల్సిన సమస్యను, ప్రతిష్ఠాత్మక సమస్యగా మార్చుకోవడం వల్ల సామాన్య ఉద్యోగులు బలిపశువులవుతున్నారా?.ఈ ఘటనపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై



ఉందన్నారు. "ఒక ఉద్యోగి చనిపోవడం అంటే కేవలం ఒక అంకె తగ్గడం కాదు.. ఒక కుటుంబం వీధిన పడటం. కార్మికుల ఆవేదనను అణచివేతతో కాకుండా, సానుభూతితో పరిష్కరించాలని డిమాండ్ చేశారు."సమస్యల పరిష్కారానికి పోరాటం మార్గమే కానీ, ఆత్మహత్య ఏమాత్రం పరిష్కారం కాదన్నారు. ప్రాణం ఉంటేనే కదా రేపు మనం సాధించుకున్న హక్కులను అనుభవించగలం! మీ వెనుక భార్యాపిల్లలు, తల్లిదండ్రులు ఉన్నారనే విషయాన్ని మరువకండని గుర్తు చేశారు. ఏ కష్టమొచ్చినా కలిసి పోరాడుదాం.. కానీ ప్రాణాలు తీసుకునే కఠిన నిర్ణయాలు వద్దని తీన్మార్ మల్లన్న ఆర్టీసీ కార్మికులకు పిలుపు నిచ్చారు.

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీపీ

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సంఘటన జరిగిన తీరుపై సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి దారితీసిన కారణాలపై వివరాలు సేకరించి, పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, నర్సంపేట ఏసీపీలు జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, సీఐలు శ్రీనివాస్, సాయి రమణ, దుగ్గొండి ఎస్ఐ రణధీర్ పాల్గొన్నారు.





## కాళేశ్వరంపై కాంగ్రెస్‌వి కట్టుకథలే..

- రేవంత్ సర్కార్ కు హైకోర్టు తీర్పు చెంపపెట్టు
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

డోర్నకల్, ఏప్రిల్ 23, ప్రభాత గమనం :

కాలేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం నీటి మూటలని తేలిపోయిందని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ విమర్శించారు. పీసీ ఘోష్ కమిటీ నివేదికపై న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గట్టి ఎదురుదెబ్బ అని ఆయన అభివర్ణించారు. గురువారం డోర్నకల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్యానాయక్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టను దెబ్బతీయడమే ధ్యేయంగా కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలకు తెరలేపారని ఆయన మండిపడ్డారు. కాలేశ్వరంపై జరుగుతున్న విచారణలు కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని ధ్వజమెత్తారు."కాలేశ్వరం ప్రాజెక్టు మొత్తం వ్యయం 80 వేల కోట్లు అయితే.. అందులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడం కట్టుకథలకు పరాకాష్ట. కాంగ్రెస్ నేతలు లెక్కలు కూడా తెలియకుండా మాట్లాడుతున్నారు."న్యాయస్థానం ఆదేశాలతో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ఎండగట్టబడిందని, ఇప్పటికైనా బురద చల్లడం ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ విద్యాసాగర్, కౌన్సిలర్లు శరత్, రాము, మాజీ సర్పంచ్ పాండు నాయక్, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, హేమచంద్రశేఖర్, కో-ఆప్షన్ సభ్యులు రామభద్రం, మియా, యశోదర్, కొత్త వీరన్న, ఆయుబ్ పాషా, చంటి, కోటి, గౌస్ పాషా, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ప్రభాత గమనం, జగిత్యాల :

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలతో పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ డమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగు తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి నివేదనలో భాగంగా నిర్వహి స్తున్న 99రోజుల కార్యాచరణలో భాగంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం జిల్లాకేం ద్రంలోని స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురు కుల డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల తో కలిసి వారు అల్పాహారం చేశా రు. అనంతరం మంత్రి లక్ష్మణ్‌కు మార్ మాట్లా డుతూ ప్రజాప్రభుత్వంలో విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించడానికి చర్యలు చేపట్టా మని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు అల్పాహారం అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ సమిండ్ల వాణి, జిల్లా సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, ప్రిన్సి పాల్ గునుక శ్రీలత, మాజీ ఛైర్మెన్ గిరినాగ భూషణం, డీసీసీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్, కౌన్సిలర్ దుమాల రాజ్‌కుమార్ ఉన్నారు.



## డోర్నకల్‌లో సోలార్ వెలుగులు

- 'ద స్కై ఎంటర్ ప్రైజెస్' కార్యాలయం ప్రారంభం

డోర్నకల్, ఏప్రిల్ 23, ప్రభాత గమనం:

సామాన్యుడిపై పెరుగుతున్న విద్యుత్ భారానికి ఇక స్వస్తి పలికే సమయం వచ్చిందని వుణ్య తండా మాజీ సర్పంచ్ దేవిశంకర్ అన్నారు. గురువారం డోర్నకల్ పట్టణంలోని మూడో మెయిన్ రోడ్డు సమీపంలో 'ద స్కై ఎంటర్ప్రైజెస్' వారి నూతన రూఫ్ టాప్ సోలార్ సొల్యూషన్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ కొండేటి రాజకుమారి హరినాథ్, వైస్ చైర్ పర్సన్ మాద లావణ్య శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, పర్యావరణ హితమైన సౌర విద్యుత్ వినియోగం ద్వారా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. సంస్థ ప్రతినిధులు తమ సేవల గురించి వివరిస్తూ వినియోగదారులకు పలు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించారు:ఎటువంటి ముందస్తు చెల్లింపు లేకుండానే సోలార్ యూనిట్లను అమర్చుకునే వెసులుబాటు.సోలార్ యూనిట్‌పై 25 ఏళ్ల వారంటీ, అలాగే 5 ఏళ్ల పాటు ఉచిత సర్వీసింగ్ సౌకర్యం.సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలా సులభ వాయిదాల పద్ధతి (EMI) మరియు ప్రభుత్వ సబ్సిడీ సౌకర్యం. "ప్రస్తుత పరిస్థితుల్లో కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవడానికి సోలార్ పవర్ ఒక్కటే మార్గం. నమ్మకమైన సర్వీస్, వారంటీతో వస్తున్న ఇలాంటి సంస్థలను ప్రజలు వినియోగించుకోవాలి." అని దేవిశంకర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, సంస్థ ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## దొంగిలించిన బైక్‌పై లిఫ్ట్ ఆపై మహిళపై లైంగికదాడి

- హ్యాండ్ బ్యాగుతో పరార్
- పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కుషీనగర్ జిల్లాకు చెందిన అమర్జిత్ సింగ్ (33), వరికోత యంత్ర డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 18న జమ్మికుంట రైల్వే స్టేషన్‌కు వచ్చి మద్యం సేవించిన అనంతరం, వైన్ షాప్ ముందు నిలిపి ఉంచిన ఒక మోటార్ సైకిల్‌ను దొంగిలించి, భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రాఘవ రెడ్డిపేట గ్రామం వైపు బయలుదేరాడు. అదే రోజు రాత్రి రాఘవరెడ్డిపేట సెంటర్ వద్ద టేకుమట్ల గ్రామానికి వెళ్లేందుకు లిఫ్ట్ కోసం ఎదురుచూస్తున్న ఒక మహిళను తన బండిపై ఎక్కించుకొని ఆరేపల్లి వైపు తీసుకెళ్లాడు. అక్కడ నిర్మానుష్య ప్రదేశంలో వాహనం ఆపి, ఆమెను చెట్ల పొదల్లోకి ఈడ్చుకెళ్లి ఆమెపై బలవంతంగా లైంగిక దాడికి ప్రయత్నించగా, బాధితురాలు ప్రతిఘటించడంతో ఆమె వద్ద ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను దొంగిలించి పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం చిట్యాల పరిధిలోని కైలాపూర్ సబ్ స్టేషన్ వద్ద వాహనాల తనిఖీల సమయంలో పారిపోవడానికి ప్రయత్నించిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి దొంగిలించిన మోటార్ సైకిల్‌తో పాటు బాధితురాలి వస్తువులను స్వాధీనం చేసుకొని, నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు చిట్యాల సీఐ డి. మల్లేశ్ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టేకుమట్ల ఎస్ఐ అమూల్య, సిబ్బంది మహేందర్, రామకృష్ణను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.

## బాలిక మృతికి కారణమైన నిందితుడి అరెస్ట్..

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :

ప్రేమ పేరుతో మోసం, మానసిక వేధింపులతో ఓ మైనర్ బాలిక ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 14న కురవి మండలానికి చెందిన ఓ మైనర్ బాలిక గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఈ నెల 18న మృతి చెందింది. మరణానికి ముందు బాలిక ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టగా షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుడు బానోత్ కిరణ్ బాలికకు బంధువు (వరసకు అన్న) అయినప్పటికీ, తన గుర్తింపును దాచిపెట్టి ఇన్‌స్టాగ్రామ్‌లో మారుపేరుతో పరిచయం చేసుకున్నాడు. తాను మల్లారెడ్డి కాలేజీ విద్యార్థిని అని నమ్మించి, తనకు అప్పటికే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారనే విషయాన్ని దాచిపెట్టి ప్రేమ పేరుతో బాలికను వంచించాడు. బాధితురాలు నిజాన్ని గ్రహించి అతడిని దూరం పెట్టేందుకు ప్రయత్నించగా, తన వద్ద ఉన్న కాల్ రికార్డింగ్‌లను బయటపెట్టి పరువు తీస్తానని నిందితుడు బెదిరింపులకు దిగాడు. ఈ ఒత్తిడి తట్టుకోలేక బాలిక ప్రాణాలు తీసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితుడు కిరణ్ గతంలోనూ పలు అక్రమాలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. భద్రాద్రి కొత్తగూడెం




జిల్లాలో ఒక పోక్సో కేసు నిందితుడికి హైకోర్టులో బెయిల్ ఇప్పిస్తానని చెప్పి, లాయర్‌గా నమ్మించి సుమారు 12 లక్షల రూపాయలు వసూలు చేశాడు. కొత్తగూడెం జిల్లాలోనే ఒక గోల్డ్ చైన్ స్నాచింగ్ కేసులోనూ ఇతని ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని, కేసుపై మరిన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సతీష్ తెలిపారు.

## బాధితులకు మిస్సింగ్ మొబైల్స్ అందజేత

ప్రభాత గమనం, వరంగల్ క్రైమ్ బ్యూరో :


ములుగు జిల్లా వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న భాధితులు ఆన్ లైన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేసుకున్న స్టేషన్ సిబ్బంది, వాటిని తిరిగి బాధితులకు అప్పగించడంలో భాగంగా ములుగు ఐటీ కోర్ టీం సహాయంతో ఈ నెలలో మిస్సైన 25 మొబైల్ ఫోన్లను శుక్రవారం బాధితులకు ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఐటీ కోర్ టీమ్ ను అభినందించారు. వారి కృషి వల్ల తక్కువ సమయంలోనే మొబైల్ ఫోన్లు తిరిగి సాధించగలిగామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల సిబ్బందికి మిస్సింగ్ మొబైల్స్ రికవరీపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై క్రమం తప్పకుండా ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు తమ వ్యక్తిగత వస్తువుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించకుం డా జాగ్రత్తగా ఉంచుకోవాలని, మొబైల్ ఫోన్లు కోల్పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసుకోని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



## పుల్లూరులో విద్యుత్ మరమ్మతులు

గార్ల, ఏప్రిల్ 23, ప్రభాత గమనం :

మహబూబాబాద్ జిల్లా గర్ల మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో నేడు విద్యుత్ సరఫరాలో ఏర్పడిన సాంకేతిక సమస్యలను విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధప్రతిపాదికన పరిష్కరించారు. గ్రామంలోని ప్రధాన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సాంకేతిక లోపం తలెత్తడంతో స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. దీనిపై తక్షణమే స్పందించిన లైన్ మెన్ మరియు సిబ్బంది, ఘటనా స్థలానికి చేరుకొని మరమ్మత్తు పనులు చేపట్టారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ, వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు సిబ్బంది సాహసోపేతంగా స్తంభాలు ఎక్కి, విద్యుత్ వైర్లను పునరుద్ధరించారు.42 GP పరిధిలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఈ మరమ్మత్తులు జరిగాయి.ఈ రోజు ఉదయం 7:40 గంటల ప్రాంతంలో పనులు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేశారు.విద్యుత్ అంతరాయాన్ని త్వరగా తొలగించినందుకు గ్రామస్థులు విద్యుత్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ పనులు చేసే సమయంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు కూడా విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని అధికారులు ఈ సందర్భంగా సూచించారు.



## బయ్యారం సీఐ రవీందర్‌కు 'కఠిన సేవా' పథకం ప్రదానం

ఎస్పీ డా.శబరీష్ చేతుల మీదుగా అందజేత

ప్రభాత గమనం,వరంగల్ క్రైమ్ బ్యూరో :

మహబూబాబాద్ జిల్లా విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 2025 సంవత్సరపు "కఠిన సేవా" పథకానికి బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లోడిగ రవీందర్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్,చేతుల మీదుగా రవీందర్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని ఘనంగా అందుకున్నారు.సీఐ రవీందర్‌ను ప్రత్యేకంగా అభినందించిన ఎస్పీ,ఆయన పనితీరును కొనియాడారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలను అందిస్తున్నందుకు ఆయనను ప్రశంసించారు.ముఖ్యంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో రవీందర్ చూపుతున్న కృషి అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు.అనంతరం సీఐ రవీందర్ మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసిన ప్రభుత్వానికి,తనకు మార్గదర్శనం చేస్తున్న ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే బాధ్యతతో పనిచేస్తూ ప్రజలకు మరింత చేరువవుతానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని సీఐ రవీందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374